www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 23, ఆగస్టు 2025 పేజీలు: 04



# పనుల జాతరకు పసందైన వేళ

- ఒకే రోజు 23 కోట్ల 22 లక్షల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- డప్పు చప్పుళ్ళు.. మేళ తాళాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

**రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం** మరో నూతన పథకానికి శ్రీకారం చుట్టింది. వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు చేసేందుకు పనుల జాతర పేరుతో చేపట్టిన కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల ప్రజలు ఎమ్మెల్యే మేఘారెడ్డికి డప్పు చప్పుళ్ళు, మేళ తాళాలతో ఘన స్వాగతం పలికి పనుల జాతరకు పసందైన వేళగా మార్చారు. శుక్రవారం ఖిల్లా గణపురం మండలం సల్కేలాపూర్ గ్రామంలో మార్నింగ్ వాక్ చేపట్టి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల మిగతా 2లో..

## దళితులన్ని అవమానించిన సూత్రదారుల్ని వదిలి..

# పాత్రధారులపై కేసులా?

కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు
**ముద్దునూరి లక్ష్మీనారాయణ**





ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,
(నేటి ఫోకస్న్యూస్/చారకొండ వెంకటేష్)
-ఆగస్టు 22:

దళితున్ని అవమానించడమే కాకుండా గుళ్లోకి ప్రవేశం లేదంటూ కొంతమంది యాదవులు శివాజీ గెలవయ్య (ఎస్సీ) కులం పేరుతో దూషించిన సూత్రధారులను వదిలి అమాయకులైన పాత్రధారులపై కేసులు పెట్టడమా? ఇదెక్కడి న్యాయం అంటూ కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకులు మిగతా 2లో..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటేలా

# ముందుకు వెళ్దాం..

- అచ్చంపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,
(నేటి ఫోకస్న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 22:

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏంటో** అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి నాయకుడు, కార్యకర్త చూపించావలసిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాగర్కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేసి ప్రజలకు అందిస్తామన్న సంక్షేమ పాలన మిగతా 2లో..



ఫోకస్ న్యూస్

శనివారం 23, ఆగస్టు 2025



## పనుల జాతరకు పసందైన వేళ!

(మొదటిపేజీ తరువాయి..)

ఇండ్లకు వెళ్లి పనులకు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని పలు మండలాల పరిధిలోగల గ్రామాలలో 23 కోట్ల 22 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలు, నూతన గ్రామపంచాయతీ భవనాలు, హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణాలు, హెల్త్ సెంటర్లు, పాఠశాల భవనాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 నెలల్లో 1759 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి ఆటకెక్కి కేవలం పేపర్లకే పరిమితం చేశారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో వనపర్తి నియోజకవర్గాన్ని విద్యాపరంగా, క్రీడలపరంగా, వైద్యం పరంగా మహిళలకు స్వయం ఉపాధి పరంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా గణపురం సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి.కృష్ణ, మాజీ కౌన్సిలర్స్ బ్రహ్మంచారి, వెంకటేష్, మధుసూదన్ గౌడ్, పాకనాటి కృష్ణ, పరశురాం, కృష్ణ పాల్గొన్నారు.

# దళితుల్ని అవమానించిన సూత్రధారులను వదిలి
# పాత్రధారులపై కేసులా?



(మొదటిపేజీ తరువాయి..)

ముద్దనూరు లక్ష్మీనారాయణ, మంతటి పర్వతాలు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ఉంటున్న దళిత కులానికి చెందిన శివాజీ గెలువయ్యను పరామర్శించడానికి కేవిన్‌పిఎస్ నాయకులు వెళ్లారు. గుడిలోకి ప్రవేశం లేదంటూ శివాజీ గెలువయ్యను దుర్భాషలాడి తనను మనస్థాపానికి గురిచేసిన వారిని శిక్షించకుండా పాత్రధారులుగా ఉన్న వారిని వదిలిపెట్టి సూత్రధారులుగా ఉన్న వారిపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. గ్రామంలోని వేణుగోపాల స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్గా కొనసాగుతున్న గెలువయ్యను కృష్ణాష్టమి



రోజున నీది తక్కువ కులం అంటూ దూషించడం పట్ల తను మనస్థాపానికి గురి చెందాడని వారు తెలిపారు. ఈనెల 21వ తేదీన ఫోకస్ న్యూస్ దినపత్రికలో దళితుడికి అవమానం అనే శీర్షికతో మేము స్పందించడం జరిగిందన్నారు. బాధితుని దగ్గరికి వెళ్లి నిర్ధారణ కోసం బాధిత కుటుంబాన్ని సందర్శించి పరామర్శించి, జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇట్టి విషయంపై ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని కేవిన్‌పిఎస్ నాయకులు తెలిపారు. మన్ననూరు గ్రామంలో దాదాపు 8 వేల పైచిలుకు మాల, మాదిగ, బుడగ జంగాల కులాలకు చెందిన కుటుంబాలు ఉన్నాయన్నారు. గతంలో మావోయిస్టు ఉద్యమాల ఫలితంగా ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో అంటరానితనం, కుల వివక్షత లేకుండా చాలా సంవత్సరాల నుండి ఎంతో అన్యోన్యంగా ప్రతి ఒక్కరూ ఉండేవారన్నారు. ఈ ప్రాంతంలో అగ్రకుల అహంకారం కొంతమేరకు ఉన్నప్పటికీ ప్రజా ఉద్యమాల ఫలితంగా బయటకు కనపడకుండా ఉంచుకుంటూ అన్ని కులాల ప్రజలతో కలిసి మెలిసి నడిచినట్లు నటిస్తూ వస్తున్నారని వారు ఆరోపించారు. నైజాం పాలకుల కంటే ముందు మన్ననూరు గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన వేణుగోపాల స్వామి దేవాలయం ఉందన్నారు. ఈ దేవస్థానానికి చైర్మన్గా దళితుడైన శివాజీ గెలవయ్య అందరి సమక్షంలో అధికారికంగా నియమింపబడ్డారాన్నరు. బుడగ జంగాలకు చెందిన వారిని దేవస్థాన కమిటీ చైర్మన్గా కొనసాగితే మేము దేవాలయముకు రామని ఎప్పటి నుండే దళితులను వ్యతిరేకిస్తున్న కొంతమంది జీర్ణించుకోలేని యాదవులు ఉన్నారన్నారు. 21వ. తేదీన ఉట్లు కొట్టడానికి శివాజీ గెలువయ్య రావడంతో బుడగజంగాలోడు మా పండగకు రావద్దు అంటూ, ఎవరో అగ్రకుల అహంకారులు ఎగదోస్తే కొంతమంది అమాయక యాదవ సోదరులు నన్ను చొక్కా గళ్ళ పట్టి వెనకకు నెట్టివేశారని, ఈ అవమానాన్ని భరించలేక పురుగుల మందు తాగి చనిపోదామనుకున్నానని మాతో వివరించాడన్నారు. దళితులను అవమానిస్తే కుల నిర్మూలన పోరాట సమితి మీకు ఎప్పుడు అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. దళితున్ని హేళన చేస్తూ అవమానపరిచిన వ్యక్తులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడలని వారన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ప్రభుత్వ అధికారులను ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నామన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటేలా
# ముందుకు వెళ్దాం..



(మొదటిపేజీ తరువాయి..)

అందించకుండా మాయమాటలతో కాలక్షేపం చేస్తుందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అచ్చంపేట నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు నేను ఎప్పుడు మీకు అండగా ఉంటానని, ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు, ఆడబిడ్డలకి రూ. 2500 ప్రతినెల ఇస్తామని చెప్పారు, ప్రతి ఇంట్లో అవ్వదాతలకు ఇద్దరికీ రూ. నాలుగు వేల చొప్పున ఇస్తామన్న పార్టీ నేడు ఇవ్వకుండా ప్లేట్ ఫిరాయించడం ఏంటని విమర్శించాడు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇలాంటి పదవులు ఆశించకుండా కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ కోసం సంవత్సరాల పాటు కష్టపడి పని చేశారని గుర్తు చేశారు.

వారందరికీ భవిష్యత్తులో భరోసా కల్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా పార్టీ కుటుంబ సభ్యులు తమ భుజస్కందాలపై పెట్టుకుని గెలుపు ప్రయాణ దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు పోకల మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు మేడముని పర్వతాలు, మాజీ మున్సిపల్ చైర్మన్ ల్లు తులసి రామ్, ఎడ్ల నరసింహ గౌడ్, నాయకులు అమీనోద్దీన్, రమేష్ రావు, రాజేశ్వరరావు, కమలాకర్ రావు, బొడ్క నాయక్, రంగాపూర్ వెంకటయ్య, రవీందర్, రాములతో పాటు అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు కృషి చేయాలి

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 22**

సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని మాల మహానాడు యువజన విభాగం జిల్లా నాయకులు రాకేష్ యనమల, గిరిజన నాయకులు భూక్యా అరుణ్ లు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్వో భూక్యా రవి రాథోడ్ ను జ్యోతి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. వర్షాకాలంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు



చేయాలని, మందులు అందించాలని వైద్యాధికారిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలంలో ఏ ఏ జాగ్రత్తలు పాటించాలో గ్రామీణులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, దానికి ఆరోగ్య సిబ్బంది చొరవ చూపాలన్నారు. దోమ కాటు వల్ల డెంగ్యూ, విష జ్వరాలు వస్తున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది చేపట్టే క్యాంపులకు యువజన విభాగాల నుండి సహకారం అందిస్తామని తెలిపారు. ఆరోగ్యహితమైన గ్రామాలను ఏర్పాటు చేసేందుకు అందరి సహకారం అవసరమని కోరారు.

# నిజాంబాద్‌లో ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం

## సంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్లకు సన్మానం

**సంగారెడ్డి జిల్లా ఫోకస్ న్యూస్ ఆగస్టు 22.**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంబాద్ లో జి ఆర్ మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ15 వ వార్షికోత్సవం కోసంహొ సందర్భంగా అధ్యక్షులు శ్రీమతి లీల నరేష్ బాబుహొఆధ్వర్యంలో రాష్ట్రంలోనిహొవివిధజిల్లాల80 మంది ఫోటోగ్రాఫర్లహొ పిఎస్టి లు మహిళ ఆల్బమ్ డిజైనర్లు లకు.సన్మానకార్యక్రమం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విట్టల్ రావు. మరియు రాష్ట్ర ఫోటోగ్రఫీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్.హొలు హాజరై వారు మాట్లాడారుహొజిఆర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా శ్రీమతి లీలా నరేష్ బాబు ఎన్నో సమాజ సేవ కార్యక్రమాలను నిస్వార్థంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. 15 సంవత్సరాలుగా ఉచిత వైద్య శిబిరాలు. ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు. మహిళా దినోత్సవ వేడుకలు. సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ. ఉద్యోగంలో నైపుణ్యత కలవారికి. ప్రపంచ ఫోటోగ్రఫీ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకుహొదితర సేవా కార్యక్రమంలో నిర్వహించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న జి ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీమతి లీలా నరేష్ బాబును అభినందించారు. సంగారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్ పీఎస్టీలు. మహిళ



ఆల్బమ్ డిజైనర్లు. సంగారెడ్డి నుండి జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్. గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు.హొ కోశాధికారి పుట్టి బాలరాజ్. లహరి శ్రీకాంత్. రాజేశ్వరి సతీష్. నాగమణి. శ్రావణి. స్వాతి నర్సింలు శ్రీదేవి లకు సన్మానించారు. రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి.హొజి ఆర్ ఫౌండేషన్హొఅడ్వైజర్ మోహన్. ప్రధాన కార్యదర్శి లింగమూర్తి. తదితర సభ్యులు ఆయా జిల్లాల పి ఎస్ టి లు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ





**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 22:**

అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ ఎన్ హెచ్ ఆర్ – డబ్ల్యు, సిపిసి నాగర్ కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తలారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో బోనాల పండుగ కన్నుల పండుగ నిర్వహించుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోగల మిట్ట సదగోడు గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలు కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున నెత్తిలో బోనం ఎత్తుకొని ఊరేగింపుగా కొనసాగుతూ, పోతురాజుల విన్యాసాలు. శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుల మధ్య గ్రామ పూర వీధుల గుండా ఊరేగింపుగా అమ్మవారి చెంతకు చేరి భక్తిశ్రద్ధలతో ప్రదర్శనలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ%శీ%లో ప్రజలకు ఏ లోటు రాకుండా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని రైతులకు ఆశించిన రీతిలో పంటలు పండాలని మమ్ముల దీవించు తల్లి అని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా పనుల జాతర

**ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 22:**

ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి పనుల జాతర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శుక్రవారం కౌడిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రమైన కౌడిపల్లి లో ఉపాధి హామీలో కొత్తగా చేపట్టే పనుల వివరాలు, భూమి పూజ, వంద రోజులు ఉపాధి హామీ పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలను గుర్తించి గ్రామపంచాయతీలో సన్మానించారు. రాజిపేటలో పనుల జాతర లో భాగంగా వంద రోజులు పని పూర్తి చేసుకున్న కూలీలను గుర్తించి సన్మానించి అనంతరం ప్రాథమిక పాఠశాలలో ఇంకుడు గుంత నిర్మాణం పనులను భూమి పూజ చేశారు. ఎంపీడీవో శ్రీనివాస్ కూలీలను శాలువాద సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ అమరేశ్వర్, వెంకటేష్ గౌడ్, కొలిచిన శ్రీకాంత్ ,సత్యనారాయణ, పుండరీకం గౌడ్, సయ్యద్ పాషా, సెక్రెటరీలు నిర్మల, వెంకటేష్ ఉన్నారు.

# యూరియా కోసం ఎగబడ్డ రైతులు

**ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 22:**



యూరియా కోసం రైతులు ఎగబడ్డారు. శుక్రవారం కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ రైతువేదిక వద్ద రైతులు ఏరియా కోసం గుంపులుగా ఎగబడ్డారు. మహమ్మద్ నగర్ సొసైటీకి 550 బస్తాల యూరియా వచ్చింది. విషయం తెలుసుకున్న రైతులు మహమ్మద్ నగర్ రైతువేదిక వద్ద వ్యవసాయ అధికారులు యూరియా కోసం టోకెన్లు పంపిణీ చేస్తున్న గా రైతులు అక్కడికి చేరుకొని యూరియా కోసం పరిగెప్పులు కాశారు. యూరియా తక్కువ రావడంతో రైతులు ఒక్కసారిగా గుమ్మ గుడారు. వ్యవసాయ అధికారులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్సై రంజిత్ రెడ్డి తన సిబ్బందితో రైతు వేదికకు చేరుకున్న పోలీస్ సిబ్బంది రైతులకు సముదాయించి రైతులను లైన్లో నిలబెట్టి టోకెన్లు పంపిణీ చేశారు. యూరియా తక్కువగా వచ్చిందని రైతులందరికీ దొరకకుండా పోతుందనే ఉద్దేశంతో రైతులు ఆత్రుతతో ఎగబడ్డారు. చివరకు కొంతమంది రైతులు యూరియా లేకుండానే వెళ్లిపోయారు.

# నానో ఎరువులపై అవగాహన


**ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 22:**



నానో ఎరువులపై రైతులకు కౌడిపల్లి ఏ డి ఏ పుణ్యవతి అవగాహన కల్పించారు. శుక్రవారం కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ రైతువేదికలో యూరియా కోసం వచ్చిన రైతులతో కార్యక్రమం నిర్వహించారు. నాను ఎరువులతో భూమి సామర్థ్యం పెరిగి, పంటల అభివృద్ధి, అధిక దిగుబడి, సంప్రదాయ యూరియా పై ఆధారాన్ని తగ్గించి, మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గించేల తోడ్పడుతుందన్నారు. ప్రతి పంట సీజన్లో రెండుసార్లు వాడాలన్నారు. ఒక లీటర్ నీటికి రెండు నుంచి నాలుగు మిల్లీ లీటర్ లు, 25 నుంచి 30 రోజుల తర్వాత విత్తనానికి స్ప్రే చేయాలి అన్నారు. వరి గోధుమ పత్తి మొక్కజొన్న కూరగాయలు పప్పులు నూనె గింజల పంటలు వాటికి ఉపయోగపడుతుందన్నారు. నానో యూరియాను వినియోగించుకొని అధిక లాభాలు పొందాలని సూచించారు. అనంతరం రైతుల పొలాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్, తాసిల్దార్ కృష్ణ, ఎస్సై రంజిత్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది సాహితీ, రైతులు పాష, కోటయ్య , బండప్ప, రవి ఉన్నారు.

# విద్యార్థులు మొదటి దశ నుంచి విద్యను పటిష్టం చేయాలి





**- 400 మంది విద్యార్థులకు బుట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**- దాతలు కొర్ర హనుమంతు నాయక్, చందర్ నాయక్**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఆగస్టు 22

ప్రభుత్వ పాఠశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు మొదటి దశ నుంచి విద్యపై ఏకాగ్రతతో అభ్యసించాలని అచ్చంపేట మండలం బొమ్మనపల్లి కన్యతండ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుట్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదివే విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చే విద్యాభివృద్ధికి తోడ్పడే విధంగా కృషి చేస్తున్న అదేవిధంగా అచ్చంపేట మండలంలోని 7 పాఠశాలల్లో 400 మంది విద్యార్థులకు కొర్ర హనుమంతు నాయక్ కేతావత్ చందర్ నాయక్ సహకారముతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదగా బుంట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని గ్రామీణ ప్రాంత పాఠశాల లో ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలకు చేరుకొని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి వారి విద్యాభివృద్ధికి తోడ్పాటు కావాలని అదేవిధంగా పాఠశాల విద్యార్థులతో వారికి అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కింద ఆహారం ఏ విధంగా తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, అచ్చంపేట మాజీ జెడ్పిటిసి మమంత్రియ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగినది.



# ప్రతి ఒక్కరూ దానగుణం కలిగి ఉండాలి

**-ఎస్సై శివకుమార్**

**-విద్యార్థులకు ఎస్సై చేతులమీదుగా పుస్తకాల పంపిణీ.**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

ప్రతి ఒక్కరూ దానగుణం కలిగి ఉండాలని ఎస్సై శివకుమార్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ అయ్యాపురెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ప్రసన్న కుమార్ రెడ్డి (ఏసిటిఓ) హైదరాబాద్ లో అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ తాను పుట్టి పెరిగి ప్రభుత్వ సిపిఎస్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిగా అదే పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటును అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు విజ్ఞప్తి మేరకు ఆయన 4,5 తరగతులకు చెందిన 31 మంది విద్యార్థులకు గురుకుల, మరో నలుగురు విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ ప్రిపరేషన్ కోసం గైడ్లు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మంజులత కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్ (నేటి ఫోకస్ న్యూస్) ఆగస్టు 22:

రాష్ట్రీయ బాల స్వస్తి ( ఆర్ బి ఎస్ కే ) కార్యక్రమం లో భాగంగా అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్ పి టి జి గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం రోజున విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మూడవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేయడం జరిగింది. అనారోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులను గుర్తించి జిల్లా వైద్యశాలకు రెఫర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మహేశ్వర్ మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఆయన వివరించారు. క్రమం తప్పకుండా వండిన వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల పద్మావతి వైద్యులు డాక్టర్ మంగ, ఫార్మసిస్ట్ రాజా, ఏఎన్ఎం రేణమ్మ హుస్సేనమ్మ పాల్గొన్నారు.



# అంబేద్కర్ అభయాస్తాన్ని అమలు చేయాలి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశు రాములు**

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ ఆగస్టు 22



కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల భాగంగా దళిత యువకులకు ఇస్తానన్న అంబేద్కర్ అభయహస్తం 12 లక్షల రూపాయలు ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు డిమాండ్ చేశారు శుక్రవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశం సిఐటియు కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే కంటే ముందు దళిత యువకులకు 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయ హస్తం ద్వారా ఇస్తామని దళితుల అభివృద్ధికి పాటుపడతామని హామీలు ఇస్తూ అధికారంలోకి వచ్చిందని కానీ 20 నెలలు గడుస్తున్నా అమలుకు నోచుకోకపోవడం దుర్మార్గమని అన్నారు దళితుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తాస్సారం చేస్తున్నదని అన్నారు 2019లో గ్రౌండ్ చేసిన కార్పొరేషన్ రుణాలు కూడా ఇవ్వడం లేదని అన్నారు వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు దళిత వాడలో అభివృద్ధికి నోచుకోవడం లేదని సబ్ ప్లాన్ నిధులను ఎక్కడికి మళ్ళిస్తున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంతటి కాషన్న ఉపాధ్యక్షులు బత్తిని రాజు అశోక్ మల్లేష్ హనుమంతు శివ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ అమ్మ వారి ఉద్యోగికి ఘన సన్మానం

**-శాలువా కప్పి దంపతులను ఆశీర్వదించిన మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పవిత్ర పుణ్యక్షేత్రం జోగులాంబ అమ్మవారి దేవాలయ ఉద్యోగి మహేష్ దంపతులను వనపర్తి మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస గౌడ్ ఘన సన్మానం చేశారు. అమ్మవారి ఆలయంలో రికార్డు అసిస్టెంట్గా నిధులు నిర్వహించే మహేష్ ఇటీవల అలంపూర్ పట్టణ కేంద్రంలో నూతన గృహప్రవేశం చేశారు. ఈ మేరకు శ్రావణ చివరి శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆ తర్వాత మహేష్ నూతన గృహానికి వెళ్లి మహేష్ దంపతులకు శాలువా కప్పి దేవుడి విగ్రహాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రామ్ రెడ్డి, శ్రీనివాస యాదవ్, మధుసూదన్ గౌడ్ లు పాల్గొన్నారు.